నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,20 సెప్టెంబర్ 2024

జిల్లా కలెక్టర్‌ను కలిసిన 'దేశం' నేత రామ్మోహన్ నాయుడు

నరసాపురం,మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలియతి రాజా రామ్మోహన్ నాయుడు గురువారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణిని మర్యాద పూర్వకంగా కలిశారు. భీమవరంలోని కలెక్టర్ కార్యాలయంలో పుష్పగుచ్చం అందించి, నరసాపురంలో ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి నోచుకోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి పైప్లైన్ ఏర్పాటుకు సహకరించాలని కోరారు. పట్టణాన్ని అనుకొని గోదావరి ఉండటం వల్ల వరదలు, తుఫానులు వచ్చినప్పుడు పట్టణంలోని కొన్ని వార్డులు ముంపుకు గురవుతున్నాయని తెలిపారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడం వల్ల గోదావరి వరద నీరు పట్టణంలోకి ప్రవేశిస్తుందని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నాయుడు తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కలెక్టర్ హామీ ఇచ్చారు.

చిన్న వెంకన్న ఆలయ ఈవో త్రినాథరావు బదిలీ

నూతన ఈవోగా ఎన్‌విఎస్‌ఎన్ మూర్తి నియామకం

ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్: ఏలూరు జిల్లాలోని ద్వారకాతి రుమల చిన్న వెంకన్న ఆలయ ఈవోగా ఎన్ వి ఎస్ ఎన్ మూర్తిని నియమిస్తూ దేవాదాయ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. గురువారం రాత్రి ఈ ఆదేశాలు నిలబడ్డాయి. కాగాప్రస్తుత ఈవో త్రినాధరావు సింహాచలం దేవస్థానం ఈవోగా బదిలీ అయ్యారు.

నేటి నుంచి సులభంగా

ఇసుక బుకింగ్

ఎపి శాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ద్వారా ఇసుక సరఫరా
కేవలం రవాణా, నిర్వహణ ఖర్చులను మాత్రమే చెల్లించాలి
www.sand.ap.gov.in
టోల్ ఫ్రీ నెం. 1800-425-6025, 08812-234014
నూతన ఉచిత ఇసుక విధానాన్ని
వివరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి.

ఏలూరు,మేజర్‌న్యూస్ : ఉచితంగా ఇసుక పొందడానికి ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వంచే ప్రత్యేకంగా ఎపి శాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ రూపొందించబడిందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. గురువారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఎపి శాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ ద్వారా ఉచిత ఇసుక సరఫరాకు సంబంధించిన అంశాలను జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ ఇసుకను పూర్తిగా ఉచితంగా ప్రజలకు అందించడం జరుగుతుందని, అయితే కేవలం రవాణా,నిర్వహణ,నామమాత్రపు లోడింగ్‌ఛార్జీలుమాత్రమే చెల్లించవలసి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం ఇసుక రవాణాకు సంబంధించి చార్జీలు నిర్ణయించబడ్డాయన్నారు. ఇసుక అవసరమైన వారు ముందుగా ఎపి శాండ్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్‌ల్లో లాగిన్ అవ్వాలన్నారు."ఇసుక ఆన్లైన్ పోర్టల్‌లో లాగిన్ అయ్యాక వినియోగదారులకు అందుబాటులో ఉండే ఇసుకరీచ్‌ల వివరాలు, ఎంతఇసుక కావాలి అనే వివరాలు తెలిపి మీఆర్డర్ పెట్టగానే ఆటోమేటిక్‌గా వినియోగదారులకు వెహికల్ కేటాయించబడుతుంద న్నారు. గతంలో ఇది అంతా కుక్కునూరు ఇసుక రీచ్‌ల వద్ద చేయటం జరిగేదని, కానీ శుక్రవారం నుంచి ప్రజలు తమ ఇంటి నుంచి, లేదా సమీపంలోని సచివాలయంలో సైతం ఇసుకను బుకింగ్ చేసుకుని పొందవచ్చన్నారు. ఇందుకు అదనంగా ఏలూరు జిల్లా యంత్రాంగం సంబంధిత సిబ్బందికి పూర్తిగా శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. ఇసుక రవాణా చేసే వాహనదారులు ముందుగా తమ వాహనాన్నిఆన్‌లైన్ పోర్టల్‌లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు141 మంది ఇసుక రవాణా వాహనదారులు రిజిష్టర్ చేసుకున్నారన్నారు. ప్రస్తుతం జిల్లాలో 3 ఇసుక రీచ్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇప్పటికీ 29 వేల మెట్రిక్ టన్నుల వరకు ఇసుక నిల్వలు కుక్కునూరు మండలం ఇబ్రహీంపేట ఇసుక రీచ్‌లో అందుబాటులో ఉన్నాయని, ఇవి 29 రోజుల వరకు ఈ నిల్వలు సరిపోవచ్చు అని భావిస్తున్నామన్నారు. ఇసుక సరఫరాలో ఏదైనా సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 1800 4256025, లేదా 08812-234014 నెంబర్‌కి ఫోన్ ద్వారా తెలుపవచ్చన్నారు. అదే విధంగా 24/7 పనిచేసే కంట్రోల్ రూం కూడా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని 605సచివాలయాల సిబ్బందికి ఇసుక కొత్తపాలసీపై శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు.

సీసీ కెమెరాల నిఘా, జిపిఎస్ ట్రాకింగ్ ద్వారా ఎలాంటి అవకతవకలు లేకుండా ఇసుక రవాణా వాహనాలను, ఇసుక రీచ్ లను ఎప్పటికప్పుడు ను పూర్తి స్థాయిలో పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. పనిదినాల్లో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు మాత్రమే ఇసుక పోర్టల్‌లో ఆర్డరు చేయడానికి అనుమతి ఉంటుందన్నారు. అదే విధంగా గ్రామ,వార్డు సచివాలయాల్లో కూడా ఇసుకను ఆర్డరు చేయవచ్చునని, ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 వరకు ఇసుక బుక్కింగ్ ఆర్డర్స్ తీసుకోవడం జరుగుతుందన్నారు. కేవలం ఆన్‌లైన్ పేమెంట్స్ మాత్రమే అంగీకరించబడతాయన్నారు.

పర్యావరణాన్ని కాపాడేందుకు

సైకిల్ చేయాలి

జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు ఎస్పీ పిలుపు
స్పీడ్‌గా సైకిల్ తొక్కి
అందరినీ ఆశ్చర్యపరిచిన జిల్లా కలెక్టర్

భీమవరం,మేజర్‌న్యూస్: పర్యావరణహిత వాతావరణాన్ని నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. గురువారం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం విష్ణు కాలేజీ నుండి స్వచ్ఛతాహి సేవా కార్యక్రమంలో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సైకిల్ ర్యాలీలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు,ఉండి శాసనసభ్యులుకనుమూరి రఘురామ కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు. తొలుత సైకిల్ ర్యాలీని భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు జెండాఊపి ప్రారంభించారు. సైకిల్ ర్యాలీ కార్యక్రమం విష్ణు కాలేజీ మెయిన్ గేట్ నుండి బివి రాజు సర్కిల్ వరకు ఫ్లకార్డులు చేత పట్టుకుని, పర్యావరణంపై స్లోగన్స్ ఇస్తూ ఆద్యంతం ఉత్సాహభరితంగా సాగింది. జిల్లా కలెక్టర్, ఉండి శాసనసభ్యులు సైకిల్‌ను వేగంగా,పోటాపోటీగా నడపడం ఉత్సాహాన్ని ఇవ్వడంతో పాటు, ఆశ్చర్యాన్ని కలగజేసింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పర్యావరణహిత వాతావరణాన్ని నెలకొల్పే ఆలోచన కలగజేసేందుకే సైకిల్ ర్యాలీని చేపట్టడం జరిగిందన్నారు. సైకిల్ వాడడం వలన వాహనాల కాలుష్య నియంత్రణతో పాటు, వ్యక్తిగత దేహదారుఢ్యానికి ఉపయోగపడుతుంద న్నారు. పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యవంతమైన సమాజాన్ని ఏర్పాటు చేసుకోగలుగు తామన్నారు.

చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయడం సరైనది కాదని, మనం ఉన్న ప్రదేశంలో చెత్త వేసేందుకు అవకాశం లేనప్పుడు దానిని కింద పడవేయకుండా నిర్ణీతప్రదేశంలో మాత్రమే పడవేయాలని సూచించారు. జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ చెత్తను వేసేముందు ఒక్క క్షణం ఆలోచన చేయాలని, పరిసరాల్లో డస్ట్ బిన్ లేనప్పుడు వాటిని జేబులో గాని, మహిళలు పర్సులో గాని పెట్టుకుని డస్ట్ బిన్‌వున్న ప్రాంతంలో మాత్రమే వేయాలని సూచించారు. ఈకార్య క్రమంలో భీమవరంశాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు,ఉండి శాసన సభ్యులు కనుమూరి రఘురామ కృష్ణంరాజు,జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం నోడల్ అధికారి, జిల్లా ఆర్డబ్ల్యూఎస్ అధికారి బి.వి.నాగేశ్వరరావు, భీమవరం డిఎస్పి ఆర్.జి జై సూర్య, విష్ణు కాలేజ్ ప్రిన్సిపాల్ ఐ.అర్.కృష్ణంరాజు,డైరెక్టర్ పి.శ్రీనివాస రాజు,డీఈవో జి.నాగమణి,బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ గణపతిరావు, భీమవరం తహసిల్దార్ అర్.రాంబాబు,విద్యార్థులు,పాల్గొన్నారు.

శానిటరీ వర్కర్ల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక చర్యలు

– మున్సిపల్ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశం

భీమవరం, మేజర్‌న్యూస్: శానిటరీ వర్కర్ల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్ శానిటరీ పనివాళ్ల ఆరోగ్య భద్రతపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మున్సిపల్ కమిషనర్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శానిటరీ వర్కర్ల ఆరోగ్య సంరక్షణకు ప్రత్యేక మెడికల్ క్యాంపులను నిర్వహించి పరీక్షలు చేయించాలన్నారు. శానిటరీ వర్కర్స్ వినియోగించే బ్లౌజులు, సబ్బులు, నూనెలు అందజేయాలన్నారు. విజయవాడ వరద ముంపు ప్రాంతాల్లో పనిచేయడానికి వెళ్లిన శానిటేషన్ వర్కర్లకు రెండు జతలు బట్టలు చొప్పున అందజేయాలని మున్సిపల్ కమిషనర్ లను ఆదేశించారు. శానిటేషన్ వర్కర్లకు వారి అవసరాలు, ఇబ్బందులను గుర్తించి రికార్డులను మెయింటైన్ చేయాలని సూచించారు. వారి విషయంలో నామమాత్రంగా కాకుండా మనసుపెట్టి పగడ్బందీగా పనిచేయాలని అన్నారు. వారి ఆరోగ్యం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని మందులతో పాటు, వారానికి ఒకసారి న్యూట్రిషన్ ఫుడ్ అందజేయాలని సూచించారు. వారి కొరకు ప్రత్యేక అధికారులను కేటాయించాలని సూచించారు. మున్సిపాలిటీల్లో ఖాళీగా ఉన్న మున్సిపల్ స్థలాలను గుర్తించాలని అన్నారు. ఎక్కడ ఆక్రమాలకు గురికాకుండా చర్యలు తీసుకోవాల న్నారు. ఖాళీ ప్రదేశాల్లో ఆహ్లాదకరమైన పార్కులు క్రీడలకు సంబంధించిన కోర్టులను తయారు చేసి పట్టణాల సుందరీకరణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలోడిఆర్ఓ జె.ఉదయభాస్కరరావు, వర్చువల్ ప్రోగ్రాంలో అన్ని మున్సిపల్ శాఖ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

ముదునూరికి శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు

నరసాపురం, మేజర్ న్యూస్ : వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన ముదునూరి ప్రసాదరాజుకు పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఎంపీపీ మైలా బత్తులసోనీ ఆధ్వర్యంలో వైస్ ఎంపీపీ ఉంగరాల రమేష్ నాయుడు, ఎంపీటీసీ నక్క లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ చల్లా సత్యనారాయణ తదితరులు ముదునూరి నివాసంలో పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.

నా బీసీ అంటే పార్టీ నుండి సస్పెండ్ చేయడమా?

జగన్ రెడ్డి వైఖరి మార్చుకోవాలి
మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు

పాలకొల్లు, మేజర్ న్యూస్: మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు నివాసం వద్ద పత్రిక సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా బీసీ, నా ఎస్సీ,నా మైనార్టీ అంటే పార్టీ పట్ల విధేయత ఉన్న నాయకులను సస్పెండ్ చేయడమా?అని మేకా శేషుబాబు ప్రశ్నించారు, పార్టీ విధి విధానాలలో,గతంలో అనేక తప్పులు చేసినా,పార్టీలో ఉంటూ కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు లేదని అన్నారు, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ గా పదవి చేపట్టే సమయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి పై ఉన్న మక్కువతో వైసీపీ పార్టీలో చేరి, ఎమ్మెల్సీగా గెలుపొంది పార్టీని బలోపేతానికి కృషి చేశానని ఆయన అన్నారు, సస్పెండ్ చేయవలసింది నన్ను కాదని, ఇటీవల జరిగిన 2024ఎన్నికల్లో పాలకొల్లు నియోజకవర్గం నుండి వైసీపీ పార్టీ తరఫున పోటీ చేసిన గుడాల గోపి కి 30 కోట్లు పార్టీ ఫండ్ అధిష్టానం నుండి వచ్చినా దానిని పక్కదారి పట్టించిన ఆయనని సస్పెండ్ చేయాలని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి ఇక్కడ ఉన్న కొంతమంది నాయకుల చెప్పుడు మాటలు విని ఈ విధంగా చేయడం దారుణమని అన్నారు, దళితులని చంపి డోర్ డెలివరీ చేసిన అనేక మంది వైసీపీ నాయకులను నేటికీ జగన్మోహన్ రెడ్డి పక్కన పెట్టుకున్నారని శేషుబాబు ఎద్దేవా చేశారు, వైఎస్ఆర్ జయంతి, వర్ధంతులకు ఆయన విగ్రహాలకు దండలు వేసి నివాళులర్పించడం నేను చేసిన తప్పా?అని ఆయన ప్రశ్నించారు, శేషుబాబు తండ్రి మేక కోటేశ్వరరావు మాట్లాడుతూ నా కుమారుడు పార్టీకి విధేయుడుగా ఉండి కోట్ల రూపాయలు ఖర్చు చేశామని,కనీసం గుర్తింపు లేకుండా ఈ విధంగా చేయడం వైసిపి పార్టీ పతనానికి నాంది అని, వచ్చే 2029 ఎన్నికల్లో రెండు సీట్లు కూడా గెలవలేదని జోస్యం చెప్పారు,శేషు బాబు సతీమణి శశికళ మాట్లాడుతూ తన తండ్రి అలాగే తన భర్త వైసిపి పార్టీకి ఎంతో కృషి చేసినప్పటికీ అధిష్టానం ఈ విధంగా చేయడం సరికాదని ఆమె అన్నారు,ఈ కార్యక్రమంలో శేషుబాబు అనుయాయులు అనేక మంది పాల్గొన్నారు, కార్యాలయం వద్ద ఉన్న వైసిపి ప్లెక్సీలను అభిమానులు చించి మంట వేశారు,భవిష్యత్తు కార్యచరణ త్వరలో ప్రకటిస్తానని శేషుబాబు చెప్పారు.

పోలవరం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా గడ్డమణుగు రవికుమార్ ?

జనసేన పార్టీ గెలుపునకు ఆయన అవిరళ కృషి
ప్రజా ప్రతినిధిగా ఆయన చేసిన
అభివృద్ధి పార్టీ విజయానికి నాంది
సొంత మండలం అభ్యర్థికి టికెట్ ఇప్పించుకొని,
గెలిపించుకోవడంలో సక్సెస్

జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: పోలవరం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పదవికి గడ్డమణుగు రవి కుమార్ అర్హుడని, అధిష్టాన నాయకులు పార్టీకి చేసిన సేవలను గుర్తించి ఆయనకు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని మండల, నియోజకవర్గం రైతులుప్రజలు కోరుతున్నారు. జీలుగుమిల్లి మండలంలో గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తూ వచ్చే దని ఆ తర్వాత కాలంలో టిడిపి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారాలు చేజిక్కిచ్చుకున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ టిడిపి పార్టీలు మండల స్థాయిలో నియోజకవర్గంలోనూ విజయం సాధించడానికి ఆపార్టీలకు నాయకత్వం వహించిన నాయకుడు రవికుమార్ అని గుర్తు చేస్తున్నారు. రవికుమార్ జనసేన పార్టీలో సాధారణ కార్యకర్తగా ప్రస్థానం ప్రారం భించి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శిగా ఎదిగారు. తనకున్న విజన్‌తో సొంత మండలానికి చెందిన జనసేన పార్టీ నాయ కులు చిర్రి బాలరాజును తన వెంట తీసుకొని ప్రజలతో మమేక మయ్యేలా చేసి ప్రజలలో బాలరాజు పైన జనసేన పార్టీ పైన నమ్మకం కలిగేలా ప్రజలను ఓటర్లను చైతన్యం చేసిన ఘనత రవికుమార్ కు దక్కింది. ఆయన చేసిన ప్రజా సేవలు, ప్రజలతో మమేకమవడం బాలరాజును పార్టీ గుర్తించే స్థాయికితీసుకురావడంరవికుమార్‌కు దక్కుతుంది. జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో పోటీ చేసేఅభ్యర్థుల జాబితా తయారీలో పోలవరం శాసనసభ్యులుగా బాలరాజుకు అవకాశం కల్పించాలని సంకల్పంతో పార్టీ పెద్దలు నిర్వహించిన సమావేశాలో నిరంతరం కష్టపడ్డారు అనడంలో సందేహం లేదు. కూటమి ఎన్నికలలో పోలవరం నియోజకవర్గానికి చిర్రిబాలరాజును ఎమ్మెల్యేగా గెలిపించడంలో రవికుమార్ కృషి ఎనలేనిది అని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. గడ్డమణుగు రవికుమార్ రాజకీయ ప్రస్థానం విజయాల పరంపరలోనే ప్రారంభమైందని గుర్తు చేస్తున్నారు. జీలుగుమిల్లి మండలంలో మొదటిసారి గిరిజనేతరులకు ఎంపీపీగా అవకాశం ఇచ్చిన ఎన్నికలలో రవికుమార్ విజయం సాధించారు. ఆ తర్వాత జెడ్పిటిసి గా ఐదేళ్లు ప్రజలకు తన సేవలందించారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కమిటీ అధ్యక్షులుగాను, తెలుగుదేశం పార్టీలో సీనియర్ నాయకులు గాను పనిచేస్తూ రెండు పార్టీలలో శాసనసభ్యుల గెలుపునకు కృషి చేశారని గుర్తు చేశారు. గ్రామపంచాయతీ ఎన్నికల నుంచి శాసనసభ్యులు ఎన్నికల వరకు ఆయన ప్రాతినిధ్యం వహించే అన్ని ఎన్నికలలో గెలుపు జెండాను ఎగరవేస్తారని పలువురు మండల ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు. మండలంలో ఆయన చేసిన అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే ఆయన రాజకీయ ప్రస్తానాన్ని తెలియచేస్తాయని పేర్కొంటున్నారు. స్వతహాగా వ్యవసాయం అంటే మక్కువ తన ఇంటిని తన వ్యవసాయ క్షేత్రంలోనే నిర్మించుకున్న వ్యక్తి గడ్డమణుగు రవికుమార్. ఆయనకు పోలవరం మార్కెటింగ్ కమిటీ చైర్మన్ పదవి ఇస్తే రైతులకు ఎంతో మేలు జరుగుతుందని నియోజకవర్గ రైతులు ఆశ భావం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి పార్టీకి ప్రభుత్వ ఏర్పాటుకు కృషిచేసిన వ్యక్తులను గుర్తించి నామినేటెడ్ పదవులలో సమచిత స్థానం కల్పిస్తానని పేర్కొనడం పై రైతులు తమ నాయకునికి మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నారు.

జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు పవన్ కళ్యాణ్, పార్టీ పెద్దలు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు గడ్డమణుగు రవికుమార్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి నామినేటెడ్ పదవులలో సమచిత స్థానం కల్పించాలని, వారి ద్వారా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చూడాలని కోరుతున్నట్లు వెల్లడించారు. ఆయనకు చైర్మన్ పదవి వరుస్తుందని పలువురు ఆశాభావం వ్యక్తం చేశారు.

రామ్మోహన్ నాయుడు ఆదర్శనీయుడు

ఎమ్మెల్యే నాయకర్

నర్సాపురం,మేజర్‌న్యూస్: సమాజంలో పేదలకు, అనాధలకు, రోగులకు కొవ్వలి రామ్మోహన్నాయుడు అందిస్తున్న సేవలు ఆదర్శ ంగా నిలుస్తాయని ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ అన్నారు. గురు వారం పట్టణంలోని 7 వార్డులో కొవ్వలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి కొవ్వలి యతిరాజ రామ్మోహన్నాయుడు ప్రతి నెల రోగులకు అందిస్తున్న మందులను ఎమ్మెల్యే నాయకర్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా నాయకర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ఉండాలన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి కొవ్వలి నాయుడు ఆయన సంపాదనలో ఎక్కువ మొత్తాన్ని ఆపదలో ఉన్న పేదలకు, ఆయనను ఆశ్రయించిన అనాధలకు వినియోగిస్తూ ఆదుకోవడం గొప్ప విషయమన్నారు. సేవలు అందించడంలో రామ్మోహన్ నాయుడు ఆదర్శనీదని ఎమ్మెల్యేఅన్నారు. భవిష్యత్తులో కూడా కొవ్వలి నాయుడు మరింత సేవలు అందిస్తూ అందరి ఆదరాభిమానాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

కీచకుడైన శశి కుమార్‌ను కఠినంగా శిక్షించాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీకి వైసీపీ జిల్లా అధ్యక్షుడు
డిఎన్ఆర్, నాయకుల వినతి

ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా కేంద్రమైన ఏలూరులోని అమీనా పేటలో స్వామి దయానంద సరస్వతి ఆశ్రమం పేరుతో నిర్వహిస్తున్న హాస్టల్లోని బాలికలను వార్డెన్ భర్త శశి కుమార్ అనే కీచకుడు కొందరిని లైంగికంగా వేధించి, అందుకు ఒప్పుకోని వారిని తీవ్రంగా కొట్టి హింసించిన ఘటనపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా వైఎస్ఆర్సిపి డిమాండ్ చేసింది. జిల్లా పార్టీ అధ్యక్షులు, కైకలూరు మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వర రావు(డిఎన్ఆర్) సారధ్యంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు మామిళ్ళపల్లి జయప్రకాష్, కంభం విజయరాజు, ఏలూరు నాయ కులు జాన్ మున్నుల,నె రుసు చిరంజీవులు, జేవియర్ మాస్టర్ తదితరులు జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి, జిల్లా ఎస్పీ శివ ప్రతాప్ కిషోర్ ను కలిసి వినత పత్రం అందజేశారు. శశి కుమార్ వెనుక ఉన్న వారిని, అతనికి సహకరించిన వారిని కూడా శిక్షించాలన్నారు. ఇటువంటి దుర్మార్గుడికి కొంతమంది వెనుక ఉండి మద్దతు ఇస్తున్నారు అనే వార్తలు ఆవేదన కలిగిస్తున్నాయని డిఎన్ఆర్ అన్నారు. వారి కుమార్తెలకు జరిగితే ఆ బాధ ఏంటో తెలుస్తు ందన్నారు. రాజకీయాలకు అతీతంగా నిందితుడికి శిక్ష పడేలా అందరూ చేయాలన్నారు జిల్లా కేంద్రంలోనూ ఘోరాలు జరుగుతు ంటే ఆర్మూల ప్రాంతాల్లో పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. అధికార యంత్రాంగం శశికుమార్ ను అరెస్టు చేసి కఠిన శిక్ష విధించాలని, మరొకరు ఇటువంటి దురాగతాలకు పాల్పడకుండా గట్టిగా బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు.

మల్లవరంలో స్వచ్ఛతాహి సేవలో షిల్ట్ తొలగింపు

నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు మండలంలోని మల్లవరం గ్రామంలో షిల్ట్ తొలగింపు కార్యక్రమాన్ని సర్పంచ్ సంది సుజాత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్ల కి ఇరువైపులా చెత్త పేరుకుపోవడం, మురుగు కాలువలో మట్టి ఎక్కువ ఉండిపోవటం ఇబ్బందులు ఎదురవుతున్నాయని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా వాటిని తొలగించామన్నారు. గ్రామాలు, పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధుల బారి నుండి బయట పడవచ్చును అన్నారు. దోమల నిర్మూలన కోసం గ్రామమంతా స్ప్రే చేయించామని, చెత్తను బయట పారేయకుండా ప్రతిరోజు వచ్చే వాహనంలో వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంధి నరసింహా రావు, పులకండం చంటి, పంచాయతీ కార్యదర్శి గంగాధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

టిసిఎస్‌లో ఉద్యోగాలకు స్వర్ణాంధ్ర విద్యార్థుల ఎంపిక

నరసాపురం రూరల్, మేజర్న్యూస్: మండలంలోని సీతారాంపురంలోగల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలోని ఏఐ అండ్ ఎంఎల్ విభాగంలోని ఆరుగురు విద్యార్థిని, విద్యార్థులు టి సి ఎస్‌లో ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఎన్. నాగ ధనలక్ష్మి, జాహ్నవి శ్రీ నిఖిల.ఏ ,పి. ఎల్.సాయిరాం ఇంద్రజ,యమ్.లక్ష్మీ శివ పార్వతి, వి.సి. డి.సత్య ప్రకాష్,టి. ఎన్. ఎస్. సూర్యనారాయణలు ఎంపికైన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో చైర్మన్ కె.వి.సత్యనారాయణ, ట్రెజరర్ కే.వెంకటేశ్వర స్వామి,డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, పి. వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎస్.సురేష్ కుమార్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఏ గోపీచంద్ ఏఐ%డ%ఎంఎల్ విభాగాధిపతి బొమ్మ రామకృష్ణ విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు.

ప్రకృతి వ్యవసాయ విధానాలు స్ఫూర్తిదాయకం

పెదవేగి మండలంలో మెక్సికో బృందం పర్యటన

పెదవేగి,మేజర్న్యూస్: రాష్ట్రంలో అమలవుతున్న ప్రకృతి వ్యవసాయ విధానాలు చాలా స్ఫూర్తిగా ఉన్నాయని, మా దేశంలో కూడా రసాయన రహిత వ్యవసాయం అనుసరిస్తున్నా ఇక్కడ ఎన్నో కొత్త విషయాలు నేర్చుకొన్నామని, మాదేశంలో కూడాఇలాంటిపద్ధతులు అవలంబిస్తామని మెక్సికో ప్రభుత్వ ఏరియా డైరెక్టర్ డియాజ్ మరియా నేటివిటీ స్పష్టం చేశారు. తమ మూడు రోజుల పర్యటనలో భాగంగా మెక్సికో ప్రతినిధి బృందం ఈ రోజు (19 వ తేదీన) తొలుత పెదవేగి మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో చక్రపాణి అనే రైతు పొలం సందర్శించింది. గత 7 ఏళ్లుగా ప్రకృతి వ్యవసాయ విధానాలు అనుసరిస్తున్న చక్రపాణి తన 11 ఎకరాల విస్తీర్ణంలో పండిస్తున్న వక్క ,మిరియాలు, ఆయిల్ పాంతో బిర్యానీ ఆకు, అల్లం, గిరిజన రకపు పసుపు, నల్ల పసుపు, దాల్చిన చెక్క తదితర పంటలను పరిశీలించి రైతు అనుసరిస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను అడిగి తెలుసుకొన్నారు.చక్రపాణి వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలపై అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ తనపై ఉన్న విశ్వాసంతో వినియోగదారులు నేరుగా వచ్చి కొనుగోలు చేస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు చర్యగా గ్రేడింగ్ చేసి మిరియాలు, పసుపు, కొబ్బరి నూనె విక్రయిస్తున్నట్లు రైతు తెలిపారు. కూరగాయలు వృధా కాకుండా మార్కెట్‌లో డిమాండ్ లేని సమయంలో సోలార్ డ్రైయర్ సిస్టమ్ ద్వారా నిల్వ చేసి అమ్ముతున్నట్లు వివరించారు. ప్రకృతి వ్యవసాయం ఆరంభ దశలో ఏవైనా ఇబ్బందులు ఎదురయ్యాయా అనే ప్రశ్నకు సమాధానంగా అలాంటి ఇబ్బందులు ఏవీ కలుగలేదన్నారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో హెక్టార్‌కు 5 లక్షల నికర ఆదాయం పొందుతున్నట్లు చెప్పారు.ఈ సంధర్భంగా సమావేశమైన రైతులను ఉద్దేశించి ఏరియా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ రైతులకు అభినందనలు తెలిపారు. రైతుల అనుభవం తమకు ఎంతో ఉపయోగపడిందని అన్నారు. ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలలో తమకు స్వర్గం లో ఉన్న భావన కలిగిందని సంతోషం వెలిబుచ్చారు. అనంతరం కామవరపు కోట మండలం లోని తాటికల పూడి గ్రామంలో గూడూరు వెంకట శివ రాంప్రసాద్ వ్యవసాయ క్షేత్రాన్ని బృందం సందర్శించింది. ఆ క్షేత్రంలో రైతు నేల, నీరు, మొక్కల పరిరక్షణ కోసం అనుసరిస్తున్న వేర్వేరు యాజమాన్య పద్ధతులను బృంద సభ్యులు అడిగి తెలుసుకొన్నారు. ప్రధానంగా కొబ్బరి,కాఫీ, వక్క,అరటి, జాపత్రి రకాలతో వేసిన అయిదు అంతస్తుల నమూనాను బృందం క్షుణ్ణంగా పరిశీలించింది. ముఖ్యంగా వర్షపు నీరు వృధా గాకుండా ప్రతి చుక్క ఒడిసి పట్టే పద్ధతులు బృందం సభ్యులను బాగా ఆకట్టుకొన్నాయి. తక్కువ సామర్థ్యం కలిగిన విద్యుత్ మోటార్ వినియోగించడంతో పాటు డ్రిప్ విధానం అవలంబించడం ద్వారా నీటిని, విద్యుత్ ను ఏకకాలంలో పొదుపు చేసే విధానం కూడా బృంద సభ్యులకు సంతృప్తిని కలిగించింది. ఎకరాకు రెండు లక్షల నికర ఆదాయం లక్ష్యంగా వినూత్న విధానాలతో ఎప్పటికప్పుడు కొత్త ప్రయోగాలు చేస్తున్నట్లు రైతు బృంద సభ్యులకు స్పష్టం చేశారు. అనంతరం ద్వారకా తిరుమల మండలంలోని గుండుగొలనుగుంట గ్రామంలో పర్యటించి బయో ఇన్పుట్ దుకాణం, వరి కాంపాక్ట్ బ్లాక్ లను పరిశీలించడంతో పాటు మహిళా సంఘాల ప్రతినిధులతో ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో రైతు సాధికార సంస్థ అధికారులు అరుణ, స్మిత జాకోబ్, సురేష్, మధు ప్రీతి, సరోజ, ఏపీసీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ తాతా రావు, మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్, ఉద్యాన శాఖ అధికారి లకుపతి తదితరులు పాల్గొన్నారు.

అంజనాస్ ఫౌండేషన్ సంస్థతో శ్రీ వై.యన్.కళాశాల ఒప్పందం

నర్సాపురం,మేజర్న్యూస్ :అవనిగడ్డకు చెందిన 'అంజనాస్ ఫౌండేషన్' సంస్థతో శ్రీ వై.యన్. కళాశాల సంయుక్త ఒప్పందం చేసుకున్నారు.ఈఒప్పందం ద్వారా అంజనాస్ ఫౌండేషన్ సంస్థ వారు కళాశాల విద్యార్థిని విద్యార్థులకు లాంగ్ టర్మ్ ప్రాజెక్ట్స్‌పై శిక్షణ ఇవ్వడం,ఎంప్లాయ్ బిలిటి స్కిల్స్ పెంపొందించే విదంగా అవగాహన కల్పించటం, కేంపస్ ప్లేస్మెంట్స్‌ను కల్పించడంపై అవగాహన కార్యక్రమాలను చేపట్టడంజరుగుతుందని 'అంజనాస్ ఫౌండేషన్' సంస్థ చైర్మన్ బచ్చు నవీన్ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. సిహెచ్. కనకారావు మాట్లాడుతూ ఈ సంయుక్త ఒప్పందం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రాజెక్ట్స్ పై శిక్షణ ఇవ్వడంతో పాటుగా ప్రస్తుత పోటి ప్రపంచంలో ఉపాధి పొందుటకు కావలసిన నైపుణ్యాలను పెంపొందించుకొనే విధంగా శిక్షణ అవకాశాలను కల్పించడం జరుగుతుందని' అన్నారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో 'అంజనాస్ ఫౌండేషన్' సంస్థ అడ్వయిజర్ ప్రొఫెసర్ వి. శ్రీనివాస్, కళాశాల డీన్ డా.గంధం శ్రీ రామ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

కిమ్స్‌లో సీటు సాధించిన వివేక బాల భారతి స్కూల్ విద్యార్థిని లహరి

పెనుగొండ,మేజర్న్యూస్:స్థానిక పెనుగొండ వివేక బాల భారతి స్కూల్ నందు విద్య అభ్యసించినటువంటి పూర్వ విద్యార్థిని లహరికి అమలాపురం కిమ్స్ మెడికల్ కాలేజీ నందు సీటు వచ్చిన సందర్భంగా ఆమెను స్కూల్ కరస్పాండెంట్ సుబ్బరాయుల రెడ్డి మరియు ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర బృందం అభినందనలు తెలిపారు. లహరి మార్టేరు గ్రామ తెలుగుదేశం నాయకుడు షేక్ బాబ్జి కుమార్తె,తల్లి శాంత నిర్మల మారుటేరు బసంతి దేవి హైస్కూల్ నందు ఇంగ్లీష్ టీచర్ గా పని చేస్తున్నారు. చిరంజీవి లహరిని స్థానిక శాసనసభ్యులు మరియు మాజీ మంత్రి పీతాని సత్యనారాయణ , మార్టేరు, పెనుగొండ గ్రామ పెద్దలు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా లహరి మాట్లాడుతూ తన విజయానికి కారుకులైన తల్లితండ్రులకు మరియు తనకు విద్య చెప్పినటువంటి పెనుగొండ వివేక బాల భారతి ఇంగ్లీష్ మీడియం స్కూలు ఉపాధ్యాయులు బృందానికి మరియు కరస్పాండెంట్ సుబ్బరాయుల రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు.భవిష్యత్తులో కార్డియాలజిస్ట్ అవ్వాలనేది తన ఆశయమని చెబుతూ పేద ప్రజలకు మంచి వైద్యం అందించాలని తన కోరిక అన్నారు.

ప్రధాని మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

పాలకొల్లు,మేజర్న్యూస్:భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు భాగంగా మూడో రోజు కోడిగట్టు శంకరమఠం ఎదురుగా సరస్వతి నగర్ సరస్వతి శిశు మందిర్లో జక్కంపూడి కుమార్ అధ్యక్షతన మెగా రక్తదానం కార్యక్రమం జరిగింది. 74 మంది భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అలాగే వివిధ యోగా సెంటర్లు మెంబర్స్ రక్తదానం చేయడం జరిగినది ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షులు నారిన్న తాతాజీ గారు,పులపర్తి వెంకటేశ్వరరావు , పట్టణ అధ్యక్షుడు జక్కంపూడి కుమార్ , మామిడి శివయ్య ,కె.వి కృష్ణవర్మ ,కొల్లి కొండ ప్రసాద్ ,కొణిజేటి గుప్తా , అడ్డాల తులసీదాస్ , గూడాల ఈశ్వర్ చంద్ర,గవర్ పవన్ నాయుడు ,మల్లవోలు సురేష్ బేతిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి , కరాటి లక్ష్మీనారాయణ ,దుడే హరినాథ్ , జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి బోనం నరసయ్య,గాది బాబు,రమేష్, లైన్స్ ముచ్చెల్ల సత్యనారాయణ ఎన్డీఏ కూటమి నాయకులు. తదితరులు పాల్గొన్నారు,

అంజనాస్ ఫౌండేషన్ సంస్థతో శ్రీ వై.యన్.కళాశాల ఒప్పందం

నర్సాపురం,మేజర్ న్యూస్ :అవనిగడ్డకు చెందిన 'అంజనాస్ ఫౌండేషన్' సంస్థతో శ్రీ వై.యన్. కళాశాల సంయుక్త ఒప్పందం చేసుకున్నారు.ఈ ఒప్పందం ద్వారా అంజనాస్ ఫౌండేషన్ సంస్థ వారు కళాశాల విద్యార్థిని విద్యార్థులకు లాంగ్ టర్మ్ ప్రాజెక్ట్స్ పై శిక్షణ ఇవ్వడం,ఎంప్లాయ్ బిలిటి స్కిల్స్ పెంపొందించే విదంగా అవగాహన కల్పించటం, కేంపస్ ప్లేస్మెంట్స్ ను కల్పించడం పై అవగాహన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని 'అంజనాస్ ఫౌండేషన్' సంస్థ చైర్మన్ బచ్చు నవీన్ అన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా.సిహెచ్.కనకారావు మాట్లాడుతూ ఈ సంయుక్త ఒప్పందం ద్వారా విద్యార్థిని విద్యార్థులకు ప్రాజెక్ట్స్‌పై శిక్షణ ఇవ్వడంతో పాటుగా ప్రస్తుత పోటి ప్రపంచంలో ఉపాధి పొందుటకు కావలసిన నైపుణ్యాలను పెంపొందించుకొనే విధంగా శిక్షణ అవకాశాలను కల్పించడం జరుగుతుందని' అన్నారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో 'అంజనాస్ ఫౌండేషన్' సంస్థ అడ్వయిజర్ ప్రొఫెసర్ వి. శ్రీనివాస్, కళాశాల డీన్ డా.గంధం శ్రీ రామ కృష్ణ, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణాంధ్ర- 2047 విజన్ డాక్యుమెంట్ కోసం మండల, జిల్లాస్థాయి ప్రణాళికలు

జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

ఏలూరు, మేజర్ న్యూస్ :జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్‌లో జిల్లాస్థాయి ప్రణాళిక ప్రస్ఫుటంగా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి చెప్పారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ అమరావతి నుండి జిల్లా కలెక్టర్లతో స్వర్ణాంధ్ర ఏ 2047 మండల, జిల్లాస్థాయి ప్రణాళిక రూపకల్పనపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ గౌతమీ సమావేశ మందిరం నుంచి జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ వికసిత్ భారత్ నేపద్యంలో రాష్ట్రంలో స్వర్ణాంధ్ర ఏ2047 లక్ష్యసాధన కోసం మండల, జిల్లాస్థాయి ప్రణాళికలు అందజేయవలసివుందన్నారు. మండల స్థాయిలో రూపొందించిన ప్రణాళికలను క్రోడీకరించి జిల్లాస్థాయి ప్రణాళికను అక్టోబరు 15లోగా ప్రభుత్వానికి అందజేయవల్సివుందన్నారు. ఇందులో భాగంగా రానున్న 5 యేళ్ల కాలంలో 2024 నుండి 2029 వరకు ఒక విజన్‌తో కూడిన నివేదిక రూపొందించవలసి వుందన్నారు. ఇందుకు జిల్లాలోని ప్రతి శాఖ ఈ లక్ష్యసాధనలో నిర్ణయాత్మక పాత్ర పోషించవలసి వుందన్నారు. స్వర్ణాంధ్రఏ2047 డాక్యుమెంటేషన్ రూపకల్పనలో భాగంగా సెప్టెంబరు 21 నుండి అక్టోబరు 5వ తేదీ వరకు నిర్వర్తించవలసిన కార్యాచరణను వివరించారు. పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు, జిల్లాస్థాయి ప్రజాప్రతినిధులతో, బ్యాంకర్లు, రైతులు, వాణిజ్యరంగం, ఇతర అసోషియేషన్లు, తదితరులతోకూడా సమావేశాలు నిర్వహించేందుకు కార్యాచరణ రూపొందించాలన్నారు. సమావేశంలో డిఎఫ్ఓలు రవీంద్రదామా, రవిశంకర్, జెడ్పి సిఇఓ కె. సుబ్బారావు, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డ్వామా పిడి ఎ. రాము, డిపిఓ టి. శ్రీనివాస్ విశ్వనాథ్, ఉద్యానశాఖ డిడి రామ్మోహన్, ఎల్ డిఎం డి.నీలాద్రి, పశుసంవర్ధకశాఖ జెడి జి.నెహ్రూబాబు, డిఎంహెచ్ఓ డా.ఎస్. శర్మిష్ట, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, ఎపిఎంఐపి పిడి రవికుమార్, మున్సిపల్ కమీషనరు ఎన్. భానుప్రతాప్, మత్స్యశాఖ జెడి నాగలింగాచారి, సిపిఓ బి. శ్రీదేవి, డిఇఓ ఎస్. అబ్రహాం, డివైఇఓ ప్రభాకరరావు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె. బాబ్జి, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆన్లైన్ పోర్టల్ ద్వారా ఉచిత ఇసుక నమోదు చేసుకోవచ్చు

భీమవరం, మేజర్ న్యూస్:ఉచిత ఇసుక విధానంపై ఆన్లైన్ పోర్టల్ అమరావతి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం సాయంత్రం ప్రారంభించారు.స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్‌కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయభాస్కర రావు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ ఉచిత ఇసుక కోసం ప్రజలు ఆన్లైన్‌లో సులభతరంగా నమోదు చేసుకొనే ప్రక్రియను క్రమబద్ధమైన రీతిలో రూపొందించడం జరిగిందన్నారు. ఇసుక రవాణాకు కేటాయించిన వాహనం ఎక్కువ సమయం స్టాక్ పాయింట్ వద్ద వేచి ఉండకుండా కేటాయించిన సమయానికి లోడింగ్ జరిగేలా చర్యలు తీసుకోవాలని, వాహనానికి జి.పీఎస్. విధానం ద్వారా ఎప్పటిక ప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు ద్వారానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకునేలా పోర్టల్ రూపొందించడం జరిగిందన్నారు.ఇసుక సరఫరాలో అక్రమాలు జరగకుండా అవసరమైన ప్రతీ వ్యక్తికి ఉచిత ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని సీఎం కలెక్టర్లను ఆదేశించారు. ముఖ్యమంత్రి వర్చువల్ కాన్ఫరెన్స్‌లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ జె.ఉదయభాస్కర్ రావు, జిల్లా గనుల శాఖ అధికారి జయప్రసాద్,జిల్లా రవాణా అధికారి ఉమామహేశ్వరరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ ఇంచార్జ్ పీడీ పిచ్చయ్య, పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వాలు అధిక సంఖ్యలో చేర్పించాలి

ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ వెల్లడి

కైకలూరు, మేజర్ న్యూస్: స్థానిక షణ్ముఖ ఐస్ పార్లర్ నందు కార్తికేయ మినీ ఫంక్షన్ హాల్‌లో బీజేపీ సభ్యత్వాల నిమిత్తంకార్యాచరణ సమావేశం నిర్వహించారు. కైకలూరు,మండవల్లి మండలాల కొల్లేరు గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించారు. శాసనసభ్యులు డా.కామినేని శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతు మీ కొల్లేరు గ్రామ ప్రజలు నా మీద నమ్మకంతో నన్ను ఎన్నుకున్నారు. అదే విధంగా బీజేపీ సభ్యత్వాలను చేసి నాకు పేరు తీసుకురావాల్సిందిగా కోరారు. మీ చేయవలసింది 8800002024 నెంబర్‌కి మిస్డ్ కాల్ చేస్తే మీ సభ్యత్వం అయిపోయినట్టే. కావున ఈనెంబర్‌కి మిస్డ్ కాల్ ఇచ్చి అత్యధికంగా సభ్యత్వాలు చేయవలసిందిగా కోరుచున్నాను అని అన్నారు. కొల్లేరు నాయకులు బలే ఏసురాజు మాట్లాడుతు కొంతమంది మీడియా వారు రాస్తున్న వదంతులకు కొల్లేరు వాసులుగా బాధపడుతున్నాము ఎందుకంటే ఇటీవల వరదల ప్రభావంతో లంక గ్రామాలు ముంపు బారిన పడిన సంగతి విధితమే ఆ గ్రామాల్లోని సందర్శించడానికి ఎమ్మెల్యే కామినేని ఆ వయసులో కూడా తన ప్రాణాన్ని పణంగా పెట్టి కొల్లేరు ప్రజలు కోసం పడవ మీద వచ్చి ఆయనే కాకుండా మంత్రి పార్థసారథిని తీసుకువచ్చి అనేక హామీలు ఇప్పించి మనకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సదుపాయలు అన్ని అందించారు.

మనకే కాకుండా మనం పెంచుకుంటున్న పశువులకి కూడా దాన ఇప్పించారు అలాంటి వారిపై ఇలాంటి వదంతులు రాయటం సిగ్గుచేటు అన్నారు. ఇప్పుడు ఆపరేషన్ కొల్లేరు అంటు రాబోయే కాలంలో వరదలకు ఇలాంటి ముంపుకు గురవ్వకుండా శాశ్వత పరిష్కారం చెయ్యాలని ఉప్పుటేరులో కలిసిన డ్రైన్‌లు అన్ని తవ్వి శాశ్వత పరిష్కారం చేస్తాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

వరద నుండి ఇంకా తేరుకొని గ్రామాలు

కలిదిండి,మేజర్న్యూస్: వరదల నుండి ఇంకా బయటపడని గ్రామాల్లో రహదారులు లేక అవస్థలు పడుతున్న ప్రజలు కలిదిండి మిలటరీ పేట. 7 వార్డుకి చెందిన కాలనీ వాసులు రాధా రంగా మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించారు. గత రెండు వారాలుగా కురిసిన భారీ వర్షాలకు గ్రామాల్లో నడవడానికి వీలు లేకుండా వర్షం నీళ్ళు రోడ్డు పైకి వచ్చి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అదేవిధంగా సరైన డ్రైనేజీ లేక వాటర్ ఎటు వెళ్లలేక అనేక రకాల ఇబ్బందులు పడుతున్నారు. ఆంధ్ర తెలంగాణ రాధా రంగా మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు కాళ్ల పాలెం బుజ్జి మాట్లాడుతూ ఈ సమస్యని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి రోడ్డుపై నీరు, డ్రైనేజీ సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులు దగ్గర అర్జీలు తీసుకుని ప్రజల సమక్షంలో తాసిల్దార్, ఎంపీడీవో, పంచాయతీ కార్యాలయాలకు అర్జీలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో కసా ప్రభాకర్, జడ్డు సుబ్రహ్మణ్యం, అంజిబాబు, కోటి నాగరాజు, పేటేటి కనకరాజు, అందుగల లాలు, గోండ్రాల హనుమ అయ్యప్ప, ఈసర్ల భీష్మ శ్రీను,ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

సబ్ జైలును సందర్శించిన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి

నర్సాపురం,మేజర్న్యూస్ :ఉమ్మడి జిల్లాల న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ గురువారం ఉప కారాగారాన్ని పర్యవేక్షించి, నిందితుల కేసు వివరాలు, వారికి అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యాలు, అనారోగ్యంగా ఉన్న వారికి అందించే వైద్య సదుపాయాలు తదితర విషయాలను ముద్దాయిలకు అడిగి తెలుసుకున్నారు. ఉచిత న్యాయ సలహాదారులు జైల్ ముద్దాయిలకు అందించే న్యాయ సహాయం పై ఆరా తీశారు. జైల్ ప్రాంగణంలో ఉన్న ఉచిత న్యాయ సహాయ కేంద్రాన్ని అవసరమైన వారు ఉపయోగించుకోవాలని తెలిపారు. జైల్ ముద్దాయిలకు నియమించబడిన లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ అందరూ భాద్యతగా పని చేయాలని ఈ సందర్భంగా అన్నారు. వంటశాల, స్టోర్ రూంను, తనిఖీ చేశారు.జైల్ ప్రాంగణంలో ఏర్పాటు చేయ బడిన ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ ను పరిశీలించారు. ఈ కార్యక్ర మంలో ఉపకారాగారం పర్యవేక్షణాధికారి టి.అప్పారావు, జైల్ సిబ్బంది, ప్రిజన్ లీగల్ ఎయిడ్ క్లినిక్ న్యాయవాది ఎన్.ఆనంద బాబు, పి.ఎల్.వి.ఎన్.రాంబాబు, లీగల్ఎయిడ్‌కౌన్సెల్ డి.నరసిం హ రాజు జైల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యాన పంటలను పరిశీలించిన మెక్సికో బృందం

ద్వారకాతిరుమల,మేజర్న్యూస్: ప్రకృతి వ్యవసాయంలో భూసార సంరక్షణతో పాటు పర్యావరణ పరిరక్షణ సాధ్యపడుతుందని అంతర్జాతీయ దాతృత్వ సంస్థ నౌ పార్టనర్స్ ప్రతినిధి లియోనార్డో సల్వాడి ఆండ్రేడ్ అన్నారు. రాష్ట్రంలో దాతృత్వ వ్యవసాయ కార్యాలయాల సందర్శన చేస్తున్న మెక్సికో బృందం మండలం లోని గుండుగోలనుకుంట గ్రామంలో శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర పకృతి వ్యవసాయ వనరుల శిక్షణా కేంద్రాన్ని గురువారం సాయంత్రం సందర్శించి ప్రకృతి వ్యవసాయ వనరుల ట్రైనర్ ఒబిలిశెట్టి గోపాలకృష్ణమూర్తి వ్యవసాయ క్షేత్రాన్ని పరిశీలించిచారు. జీవామృతం,మరికొన్ని పకృతి రసాయనాలు వాటి తయారీ విధానం మరియు ఉపయోగాలను మెక్సికో బృందానికి వివరించారు.ప్రకృతి రసాయనాలతో పండించే వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి వాటిని పండించే రైతులను నేరుగా కలిసి పండించే విధానం దిగుబడి వివరాలు తెలుసుకున్న మెక్సికో బృందం ఈ క్రమంలో మండల వ్యవసాయ అధికారులు రైతులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై వ్యాఖ్యలకు కాంగ్రెస్ నిరసన

ఏలూరు, మేజర్న్యూస్: బిజెపి ఎమ్మెల్యే, శివసేన షిండే వర్గం ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసినందువల్ల వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.జిల్లా అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ వారికి వినతపత్రం అందజేశారు.ఈకార్యక్రమానికి పిసిసి జనరల్ సెక్రటరీ సత్యేంద్ర బాబు, కైకలూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నోబెల్, దెందులూరు నియోజకవర్గం ఇంచార్జ్ నరసింహమూర్తి, చింతలపూడి నియోజకవర్గ నాయకులు బోసిరెడ్డి సంకు ప్రసాద్. పెద్దిరెడ్డి సుబ్బారావు రామసూరి లంక రామ్మోహన్రావు ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ పైదా పోతురాజు రాటాలు సాదేబాబు ప్రసాద్ వేల్పూరు వెంకటేశ్వరరావు దాసరి రాంప్రసాద్ సుంకర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణ కోసం ర్యాలీలు నిర్వహణకు ప్రశంసలు

భీమడోలు,మేజర్‌న్యూస్ : ఐసిడిఎస్ భీమడోలు ప్రాజెక్టు పరిధిలోని పూళ్ళ సెక్టార్‌లో కొనసాగుతున్న పోషకాహార మహోత్సవాలతో పాటు ఆరోగ్య పరిరక్షణకు సైక్లింగ్, నడక ఇతర వ్యాయామ పక్రియల గురించి వివరిస్తూ ర్యాలీలు నిర్వహించటం పలువురిని ఆకట్టుకుంటున్నాయి. సెక్టార్ పర్యవేక్షకురాలు నూర్జహాన్ బేగం ఆధ్వర్యంలో కురెళ్ళ గూడెం గ్రామంలో ఈ తరహా కార్యక్రమాలను గురువారం పాఠశాల విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది భాగస్వామ్యంతో నిర్వహించారు. తొలుత పోషకాహార మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు, కౌమార బాలికలకు పోషకాహార విలువల పట్ల అవగాహన కల్పించారు. పోషకాహారం లోపం వల్ల కలిగే ఇబ్బందులు దాన్ని అధిగమించే విధానాల గురించి తెలియజేశారు. వ్యక్తిగత పరిశుభ్రత గురించి చెప్పారు

వరద బాధితులకు అండగా శ్రీ సంఘమిత్ర

పెనుమంట్ర, మేజర్ న్యూస్ :వరద బాధితులకు అండగా మేము కూడా ఉన్నాం అని వెలగలేరు గ్రామంలో శ్రీ సంఘమిత్ర పాఠశాల తన దాతృత్వాన్ని చాటుకుంది, విద్యార్థులు 47,500, (నలపై ఏడు వేల ఐదు వందలు) అలాగే ఉపాధ్యాయులు ఒక రోజు వేతనం 7,500, (ఏడు వేల ఐదు వందలు) యాజమాన్యం, వారి కుటుంబ సభ్యులు 45,000 (నలపై ఐదు వేలు) అందరూ కలిసి 1,00,000 (లక్ష రూపాయలు) చెక్ ను ఏ పి పి యు ఎస్ ఎం ఎ ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి జమ చేయడం జరిగింది

వరదల వల్ల ధ్వంసం

అయిన రహదారులు యుద్ధప్రాతిపదికన పునర్నిర్మిస్తాం
వారం రోజుల్లోగా ఏలూరు - గుడివాక లంక పనులు పూర్తి
ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



ఏలూరు రూరల్, మేజర్‌న్యూస్ : భారీ వర్షాలు, ఆకస్మిక వరదల వల్ల దెందులూరు నియోజకవర్గంలో దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తిచేస్తామని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఏలూరు రూరల్ మండలం గుడివాక లంక గ్రామంలో దెబ్బతిన్న ప్రధాన రహదారులను గురువారం సాయంత్రం ప్రభుత్వ అధికారులు, స్థానిక కూటమి నాయకులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. దెబ్బతిన్న రహదారుల నిర్మాణాలు సత్వరమే పూర్తి చెయ్యాలని ఎమ్మెల్యే ప్రభాకర్ ఆర్ అండ్ బి అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ "బుడమేరు, గుండేరు, తమ్మిలేరు, రామిలేరు వరద ప్రభావం వల్ల, భారీ వర్షాల వల్ల ఏర్పడిన ఉపద్రవంతో దెందులూరు నియోజక వర్గంలోని ఏలూరు కైకలూరు ఆర్ అండ్ బి రహదారి, ఏలూరు గుడివాక లంక ప్రధాన రహదార్లు భారీగా దెబ్బతిన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు వరదల వల్ల దెబ్బతిన్న రహదారుల మరమ్మత్తులు, పునర్నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తామని, ఏలూరు గుడివాక లంక ప్రధాన రహదారికి రూ.60లక్షల రూపాయలతో అంచనాలు సిద్ధం చేసి శుక్రవారం నుంచే పనులు ప్రారంభిస్తున్నామని తెలిపారు.ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల పార్టీ అధ్యక్షులు నంబూరి నాగరాజు, కొల్లేరు నాయకులు సైదు సత్యనారాయణ, అర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజినీర్ జాన్ మోషే, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కిషోర్ బాబ్జీ, ఎమ్మార్వో, ఎంపీడీఓ సహా పలువురు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గర్భిణీలు ఎక్కువగా ఆకుకూరలు తీసుకోవాలి

- ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ ప్రసన్న

ముదినేపల్లి,మేజర్‌న్యూస్: గర్భిణీలు ఎక్కువగా ఆకుకూరలు, పాలు,గుడ్లు,చేపలు, మాంసం వంటి పోషకాహారాన్ని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ ప్రసన్న అన్నారు. ముదినేపల్లి మండలం బొమ్మినంపాడు అంగనవాడి-1 కేంద్రంలో 9నెలల గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీలు ఆరోగ్యవంతమైన శిశువును జన్మనిచ్చేందుకు తీసుకోవలసిన పోషకాహారం,జాగ్రత్తలను వారికి వివరించారు. అంగనవాడి కేంద్రాల్లో ఇచ్చే పోషకాహారంతో పాటు వైద్య సేవలు పొందవచ్చు అన్నారు. గర్భిణీలు ఎలాంటి ఒత్తిడులకు గురికాకుండా ప్రశాంతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ అరుణకుమారి , ఏఎన్ఎం జ్ఞానేశ్వరి,ఎంఎల్‌హెచ్‌పి స్వాతి , అంగన్వాడీ టీచర్ కెవి పద్మావతి , ఆశాలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

అశోక్‌బాబుకి నివాళులర్పించిన వైసిపి నేతలు

ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: వైఎస్ఆర్‌సిపి నాయకులు బుధవారం ఉదయం ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్ మేడవరపు అశోక్ బాబు స్వగ్రామం కళ్ళచెరువులోని ఆయన నివాసంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ క్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు ప్రతాపనేని వాసు,అంబటిగాంధీ, రుద్రవెంకటశివాజీ, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, ఉక్కుర్తి వెంకటరావు, పొనమాల ఉమామహేశ్వరరావు, బొండాడ సాక్షికి రావు, దూలపల్లి ప్రసాద్ ఉన్నారు.

భీమవరంలో బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం

BAJAJ | Allianz
General Insurance Co. Ltd.

భీమవరం, మేజర్‌న్యూస్ :భారతదేశంలోని ప్రముఖ ప్రైవేట్ జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీలలో ఒకటైన బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ ఆంధ్రప్రదేశ్‌లోని భీమవరంలో దాని కొత్త కార్యాలయాన్ని ప్రారంభించడాన్ని ప్రకటించింది. ఈ వ్యూహాత్మక విస్తరణ భారతదేశంలోని టైర్ 2 టైర్ 3 నగరాల్లో ఇన్సూరెన్స్ వ్యాప్తిని పెంచడం, మన పౌరులకు ఆర్థిక స్థిరత్వాన్ని అందించడమే లక్ష్యంగా కలిగి ఉంది.బజాజ్ అలియంజ్ తన నైపుణ్యంతో భీమవరం ప్రజలకు వినూత్న ప్రోడక్టులు, పరిష్కారాలను మరింత చేరువ చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని ఆ సంస్థ ప్రాంతీయ ప్రతినిధి అమితేష్ ఆనంద్‌చెప్పారు.వినియోగదారుల అవసరాలను అవాంతరాలు లేకుండా తీర్చడానికి టెక్నాలజీతో కూడిన విస్తృత శ్రేణి సేవలను కంపెనీ అందిస్తుందన్నారు. బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ దాని ఉనికిని మరింత బలోపేతం చేయడానికి,ఈ ప్రాంతంలో దాని కస్టమర్లకు సేవలు అందించడానికి ఈ కొత్త కార్యాలయం ఒక వ్యూహాత్మక హబ్‌గా ఉపయోగపడుతుందన్నారు.బజాజ్ అలియంజ్ జనరల్ ఇన్సూరెన్స్ నూతన కార్యాలయం పశ్చిమగోదావరి జిల్లా భీమవరం లోని టౌన్ హాల్ రోడ్డు,మూడోవ అంతస్తు డోర్ నం-23-4-70/3లో ఏర్పాటు చేశామని. నగరంలోని ప్రజలు ఇన్సూరెన్స్ అవసరాలకు తమ కార్యాలయాన్ని పని వేళలో సంప్రదించాల్సిందిగా ఆయన కోరారు.

జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం.. ఒకరి మృతి

ఏలూరు, మేజర్‌న్యూస్ : బెంగళూరు నుండి, కలకత్తా అల్లం లోడుతో వెళ్తున్న లారీ వేగవరం వెళ్లే జాతీయ రహదారిపై డివైడర్ను ఢీకొనడంతో సంఘటనా స్థలంలో ఒకరు మృతి చెందారు. ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి.సంఘటనా స్థలానికి చేరుకున్న హైవే పెట్రోలింగ్ సిబ్బంది. గాయపడిన వారిని 108 అంబులెన్స్ లో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు వెల్లడి కావలసి ఉంది.

అన్నార్తుల ఆకలి తీర్చడమే చంద్రన్న ధ్యేయం

ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ : అన్నార్తుల ఆకలి తీర్చడమే ముఖ్యమంత్రి చంద్రన్న ధ్యేయంగా అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసారని, కూటమి ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కూడలిలో అన్న క్యాంటీన్‌ను ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ పేదలకు కడుపునిండా భోజనం పెట్టే ఈ గొప్ప కార్యక్రమాన్ని ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మానసపుత్రిక అన్న క్యాంటిన్ కార్యక్రమం అని, ప్రజలు కూడా ఈకార్యక్రమానికి సహకరించాలని కోరారు. సేవాభావంతో ముందుకు వచ్చి అన్న క్యాంటీన్లకు విరాళాలు ఇచ్చి.. పేదల కడుపు నింపడంలో మీ వంతు పాత్ర పోషించాలని రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. నాడు స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో డొక్కా సీతమ్మ గోదావరి దాటి వచ్చిన ప్రతీ ఒక్కరికీ కడుపునండా అన్నం పెట్టేవారని ఏ సౌకర్యాలు లేని సమయంలోనే పేదల కడుపు నింపిన గొప్ప మహోన్నత వ్యక్తిత్వం కలిగిన గొప్ప మానవతావాది డొక్కా సీతమ్మ అని కొనియాడారు. కార్యక్రమంలో టీడీపీ జనసేన బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ కాలుష్యం నుండి రక్షణ కల్పించాలి

సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి డిమాండ్

ఏలూరు, మేజర్ న్యూస్ : జంగారెడ్డిగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నుండి వెలువడుతున్న కాలుష్యంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారికి రక్షణ కల్పించాలని సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు.జంగారెడ్డిగూడెం పామాయిల్ ఫ్యాక్టరీ నుండి బయటికి వస్తున్న వ్యర్థాలు మున్సిపల్ డ్రైన్లలో చేరుతున్నాయని, తాగునీరు, సాగునీరు కలుషితం అవడంతో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ముఖ్యంగా రామచ ంద్రాపురం, పుట్లగట్ల, ఉప్పల మెట్ట ప్రాంతాలలో ప్రజలు ఫ్యాక్టరీ ద్వారా వెలువడుతున్న కాలుష్యం వలన శ్వాసకోశ వ్యాధులు, రోగాల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఫ్యాక్టరీ నుండి వస్తున్న వ్యర్థాలతో రామచంద్రపురం ట్యాంకులో త్రాగునీరు నల్లగా మారి కలుషితమై చిన్న పిల్లలకు లివరు, టిబి వంటి రోగాలకు గురవుతున్నారని తెలిపారు. సాయంత్రం మూడు గంటలు దాటిన తర్వాత ఫ్యాక్టరీ నుండి వెలుగోడుతున్న దుమ్ము, పొగ వలన చాలా ఇబ్బందులు ఎదురవుతున్నాయని, భోజనాలు చేయలేని పరిస్థితులు కూడా ఏర్పడుతున్నాయని అన్నారు. వెంటనే కార్మిక శాఖ, కాలుష్య నివారణ శాఖ, వాతావరణ పరిరక్షణ కమిటీ, ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని జంగారెడ్డి గూడెం పామాయిల్ ఫ్యాక్టరీ ద్వారా నిలవడుతున్న కాలుష్యాన్ని డిమాండ్ చేశారు.

విద్యార్థుల మంచి ప్రవర్తనపై అవగాహన : ఎస్ఐ

ఆగిరిపల్లి, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన అగిరిపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఎస్ ఐ కె.శుభశేఖర్ కళాశాల విద్యార్థులకు మంచి ప్రవర్తన,డ్రగ్స్ నిరోదించుట, లైంగిక వేధింపులు-పోలీసు వారి చర్యలు, ట్రాఫిక్ నిబంధనలు మొదలగు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.యోహాన్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

లైంగిక దాడికి పాల్పడిన శశికుమార్‌ను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి

ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యూ, ఏఐఎస్ఎఫ్ డిమాండ్

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక అమీనాపేటలో గల స్వామి దయానంద సరస్వతి వసతి గృహంలో బాలికలపై లైంగిక దాడికి పాల్పడిన శశి కుమార్ ని తక్షణం అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య(ఎన్.ఎఫ్.ఐ. డబ్ల్యూ), ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేశాయి. గురువారం ఏలూరు జిల్లా ఎస్.పి.కె.ప్రతాప శివ కిషోర్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా సమితి కార్యదర్శి మన్నవ యామిని మాట్లాడుతూ ఈ వసతి గృహానికి విద్యాశాఖ, శిశు సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ, బాలల సంరక్షణ శాఖ నుండి ఎటువంటి అనుమతులు లేవని బహిర్గతమైందన్నారు.జిల్లా కేంద్రం,నగరం నడిబొడ్డున ఇంత తతంగం జరుగుతున్నా జిల్లా యంత్రాంగ నిర్లక్ష్య వైఖరి తేటతెల్లం అయిందని విమర్శించారు.ఈ ఘటనపై పోలీసు ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.వసతి గృహం నిర్వహిస్తున్న ఫణిశ్రీ, ఆమె భర్త శశి కుమార్ ల పై కఠినమైన సెక్షన్లు నమోదు చేసి తక్షణమే అరెస్టు చేసి కోర్టుకు పంపాలని డిమాండ్ చేశారు.వసతి గృహాన్ని వెంటనే ప్రభుత్వం స్వాధీనం చేసుకొని అందులో ఉంటున్న బాలికల విద్యాభ్యాసానికి, వసతికి ఆటంకాలు లేకుండా విద్యాశాఖ తగు చర్యలు చేపట్టాలన్నారు. అశ్లీల వెబ్ సైట్ లను తక్షణం నిషేధం విధించాలన్నారు.లేదంటే ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఇతర మహిళా సంఘాలను కలుపుకొని భవిష్యత్తులో పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కోశాధికారి సాయిబాబా మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా వరకా శ్యామల,ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం సాధిక్, స్ట్రీ విముక్తి ఘటన టి. చిన్ని, పిడిఎస్ఓ జిల్లా కార్యదర్శి ఎస్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

హిందువుల మనోభావాలతో రాజకీయాలు చేయొద్దు

విశ్వహిందూ తూర్పు ప్రాంత ప్రధాన కార్యదర్శి రవికుమార్ హెచ్చరిక.
అన్ని దేవాలయాల్లో ప్రసాదాలపై పర్యవేక్షణ చేయండి
జంతువుల కొవ్వు లడ్డూలో కలుపుతున్న విషయంపై
పాస్ట్ ట్రాక్ కోర్టు తో విచారణ చేయాలి

జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్: హిందువులతో రాజకీయ క్రీడలు ఆడాలని చూస్తే సహించలేదని విశ్వహిందూ పరిషత్ తూర్పు ప్రాంత కార్యదర్శి తనికెళ్ల సత్య రవికుమార్ హెచ్చరించారు. గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొంటూ దేవాలయాల్లో ప్రసాదంగా అందించే లడ్డు లో జంతువుల కొవ్వును ఉపయోగించారు అనే విషయాన్ని ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటించటం హిందువుల మనోభావాలు దెబ్బతీయటమేనని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ప్రసాదంగా అందించే లడ్డూలు జంతువుల కొవ్వును వాడారు అనే విషయంలో ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి బాధ్యులను గుర్తించి శిక్షించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఉండే అన్ని దేవాలయాలలో ప్రసాదాల తయారీలో నాణ్యత ప్రమాణాలను పరిశీలించాలని కోరారు. రాజకీయ పార్టీలు తమ రాజకీయ క్రీడలకు హిందువుల మనోభావాలను దెబ్బతీసే కుట్ర జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అటువంటి పరిస్థితి వస్తే హిందువులు సహించబోరని హెచ్చరించారు. ప్రసాదాల విషయమై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

క్రీడల్లో రాణించే వారికి ఉజ్వల భవిష్యత్తు

- మండల విద్యాశాఖ అధికారి హనుమ

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు లభించడంతో పాటు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి వి హనుమ అన్నారు. గురువారం ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 68వ మండల స్థాయి ఉన్నత పాఠశాలల క్రీడా పోటీలను ఎంఈఓ 2 జ్యోతి ప్రారంభించారు ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎంఈఓ హనుమ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉంటే విద్యతోపాటు క్రీడల్లో రాణించవచ్చు అన్నారు. నేటి పోటీ ప్రపంచంలో ఉన్నత విద్య ఉద్యోగ అవకాశాలు సాధించాలంటే క్రీడల్లో నైపుణ్యాభివృద్ధిని ప్రదర్శించాలన్నారు. గెలుపు ఓటమిలను పట్టించుకోకుండా ఎంచుకున్న క్రీడల్లో రాణించేందు కు కృషి పట్టుదలతో ముందుకు వెళ్లాలన్నారు. క్రీడలతో పాటు యోగా నేర్చుకోవాలన్నారు. శారీరక దృఢత్వంతో పాటు మానసిక శక్తి పెరిగేందుకు క్రీడలు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థి దశ నుండి కృషి, పట్టుదలతో ఎంచుకున్న క్రీడల్లో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, మండల కోఆర్డినేటర్ ఏ. ఈశ్వర్, చంద్రశేఖర్ మండలంలోని వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

27న ద్వారకాతిరుమలలో రాష్ట్ర రైతు సదస్సు

27,28,29 తేదీల్లో రాష్ట్ర రైతు శిక్షణా తరగతులు
రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ



ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్: ఈనెల 27న ద్వారకాతిరుమలలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర రైతు సదస్సు, 27 నుండి 29 వరకు రాష్ట్ర రైతు శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మర్రాపు సూర్యనారాయణ చెప్పారు. స్థానిక యుటిఎఫ్ భవనం వద్ద జరిగిన రైతు సంఘం ముఖ్య నాయకులు సమావేశంలో ఆయన మాట్లాడారు. 27న ఉదయం 10 గంటలకు ద్వారకా తిరుమలలోని శ్రీకృష్ణ యాదవ కళ్యాణ మండపంలో వ్యవసాయ సంక్షోభం- మద్దతు ధరలు అంశంపై రాష్ట్ర రైతు సదస్సు జరుగుతుందని తెలిపారు.ఈసదస్సుకు ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నారని చెప్పారు.

రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి 200 మంది రైతు ప్రతినిధులు, రైతు సంఘం రాష్ట్ర నాయకులు, వ్యవసాయ రంగ నిపుణులు హాజరవుతారని వివరించారు. మూడు రోజులపాటు జరిగే శిక్షణా తరగతులను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో రైతాంగ సమస్యలు రోజురోజుకీ తీవ్రమవుతు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కష్టపడి సాగు చేస్తున్న పంటలకు కనీస ధరలు రాక, ప్రకృతి వైపరీత్యాల వల్ల, పెట్టుబడి విపరీతంగా పెరిగిపోయి అన్నదాత నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు, జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా సీనియర్ నాయకులు గుత్తికొండ వెంకట కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బధిరుల దినోత్సవం

తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్: సుబ్బారావు పేట భవిత దివ్యంగుల శిక్షణ కేంద్రంలో అంతర్జాతీయ బధిరుల దినోత్సవం వేడుకలు తాడేపల్లిగూడెం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సౌజన్యంతో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించి పెన్సిల్ బాక్సు, పలకలు, బిస్కెట్స్ చాక్లెట్స్ అందజేశారు. పచ్చ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంతర్జాతీయ బధిరుల దినోత్సవం వేడుకలు మా మానవత స్వచ్ఛంద సంస్థ ద్వారా నిర్వహించడం చిన్నారులకు బహుమతులు అందజేయడం మాకు ఆనందాన్ని కలిగించిందని మా క్లబ్ తరఫున దివ్యాంగుల పిల్లలకు విద్యకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. రాజేంద్ర మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరూ దివ్యాంగుల పిల్లలను ఆదరించి ప్రోత్సహించాలని అందర్నీ సమానంగా చూడాలని అన్నారు. భవిత కేంద్రం ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్ కే బాల ఈశ్వరయ్య దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు పిల్లల్లో దాగివున్న ప్రతిభను గుర్తించి వారిలో చైతన్యం కలిగించే రీతిగా ప్రోత్సహించినట్లయితే వారి ప్రతిభ బయటకు వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఉపాధ్యాయుని ఎం చంద్ర కుమారి, ఎర్ర ఆంజనేయ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బి జ్యోతి, అంగన్వాడి టీచర్, సత్యవతి, నాగలక్ష్మి, రత్నకుమారి, దివ్యాంగుల పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ట్రేస్ ఇండియా సంస్థచే 113 మంది విద్యార్థులకు నిత్యవసరాలు

ఏలూరు రూరల్,మేజర్‌న్యూస్ : వైయస్సార్ నగర్ పాఠశాలలో ట్రేస్ ఇండియా స్వచ్ఛంద సంస్థ చైర్మన్ దిడ్ల యాంజిలో ద్వారా పాఠశాల విద్యార్థులకు113 మందికి 8 రకాలైన బ్రష్,నాలుక బద్ద, పేస్టు, స్నానం సబ్బు, షాంపూ ప్యాకెట్లు, కొబ్బరి నూనె, పౌడర్ టిన్ను, బట్టల సబ్బు,ఉచితంగా ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు జి.జే.ఎ.స్టీవెన్, జరీనా టీచర్ మొదలవారు పాల్గొన్నారు.ఈసందర్భంగా యాంజిలో మాట్లాడుతూ అత్యంత పేదరికంలో మగ్గిపోతూ, జనవాసాలకు దూరంగా ఉంటూ, పోసంగి డంపింగ్‌యార్డ్‌లో చిత్తుకాగితాలు,ప్లాస్టిక్‌బాటిల్,మొదలగు ఏరుకుంటూ పాఠశాలకు దూరంగాఉంటున్న బాల,బాలికలను ఉపాధ్యాయుల సహకారంతో పాఠశాలలో చేర్పించి,వారికి అవసరమైన వస్తువులను ప్రతినెల ఇవ్వటానికి నిర్ణయించుకున్నామనితెలిపారు. అయితే క్రమం తప్పకుండా ప్రభుత్వపాఠశాలకు వచ్చే విద్యార్థులకు మాత్రమే ఈ సదుపాయం కలగజేయనున్న ట్లు తెలియజేశారు. పేదరికంలో పుట్టడం మన తప్పు కాదని, కానీ పేదరికంలో మనం చనిపోకూడదని ఉన్నత స్థితికి ఎదగాలంటే చదువు ఒకటే మార్గమని, పేద విద్యార్థుల పట్ల నాకు అత్యంత ప్రేమ అభిమానం ఉన్నాయని యాంజిలో తెలిపా రు. సీనియర్ ఉపాధ్యాయుడు,ఉపాధ్యాయ నాయకుడు జి.జే.ఎ.స్టీవెన్ మాట్లాడుతూ జిల్లా ఉత్తమ సేవా పురస్కార అవార్డు గ్రహీత, ట్రేస్ ఇండియా సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్న ప్రముఖ మానవతావాది, సేవా తత్పరులు, పేద పిల్లల పట్ల అత్యంత శ్రద్ధ కలిగినటువంటి వ్యక్తి దిడ్ల యాంజిలో వైయస్సార్ కాలనీ పాఠశాలలను దత్తత తీసుకుని, పాఠశాల విద్యార్థులకు అవసరమైన సదుపాయం కలుగజేస్తున్నారని అన్నారు.